



కాకినాడ నుండి సామర్లకోట చేరడానికి న్యాయంగా పట్టుమని పావు గంట పట్టదు. కాని రాజారావుగారూ కుటుంబమూ మంచి ముహూర్తం చూసి బయలు దేరడంవల్ల కాబోలు, అడుగడుగునా ఆటంకాలే. 'వెధవ బస్సుకి మనం ఎక్కిన రోజే అన్ని జబ్బులూ రావాలా' అని దాదాపు ప్రతి రోజూ ప్రయాణీకులందరూ విసుక్కుంటూనే ఉంటారు. ఆర్టీసీ బస్సులు ఎప్పుడూ జబ్బులతో తీసుకుంటూనే ఉంటాయన్న విషయం ఆర్టీసీ వాళ్ళకే తెలిసే రహస్యం. అయితే, రైళ్ళు కూడా రైట్ టైమ్‌కి రావు కాబట్టి బస్సు లేటయినా ఇక్కడ పెద్ద ప్రమాదం లేదు.

ఆ రోజూ అలాగే జరిగింది. కాని సరిగ్గా టైము ఎటాముటీ అయిపోయింది. వాళ్ళు స్టేషనులోకి రావడమేమిటి. మెయిలు వీడ్కోలు కూత కూసేసింది. వెంట ప్యూన్ కూడా వచ్చాడు కాబట్టి అతణ్ణి టికెట్లు తెమ్మని దౌడాయింపించి, రాజారావుగారూ భార్యా పిల్లలూ ఎదురుగా ఉన్నది టూటయర్ కంపార్ట్‌మెంట్ అయినా ఎక్కేశారు.

మరేమీ ఆలోచించకుండా – ట్రయిను కదిలిన తర్వాత పరిగెత్తుకుంటూ వచ్చి టిక్కెట్లూ చిల్లరా చేతికి అందించాడు ప్యూన్. ప్లాట్‌ఫారం వదిలి స్టేషను దాటేక ఊపిరి పీల్చుకున్నారు అంతా.

హఠాత్తుగా పడింది ఈ ప్రయాణం. లేకపోతే రిజర్వేషను లేకుండా రైలు ప్రయాణానికి ఎప్పుడూ ఒప్పుకోడు రాజారావుగారు. తప్పలేదు. అయినా బండి దగ్గరే కండక్టర్‌ని అడిగితే సర్దుబాటు చెయ్యక పోతాడా అన్న ధైర్యంతో బయలుదేరిపోయారు. కాని దేనికీ టైమేదీ?

"పోనీలెండి, ఇప్పుడొచ్చి అడిగితే చెప్పండి! కనీసం సీట్లైనా ఇమ్మందాం" అంది ఆయన భార్య.

"సీట్లేలే. టూ టయర్ కదా ఇది! అయినా చెప్పకుండా ఎక్కినందుకు ఏం అంటాడో!" సంకోచించారు రాజారావుగారు.

పావుగంట మౌనంగా గడిచింది. పిల్లలకి ఎవరో సర్దుకుని సీట్లిచ్చి కూర్చోబెట్టుకున్నారు. దంపతులిద్దరూ నిలబడే ఉన్నారు. ఇంకా అయిదారుగురు ఈ గేటు దగ్గరా మరో గేటు దగ్గరా తచ్చాడుతున్నారు. వాళ్ళూ రిజర్వేషను లేని బాపతే అయి ఉంటుంది.

అప్పుడు వచ్చాడు టి. టి. ఇ. అంతవరకు కూర్చున్న వాళ్ళకి సీట్లు ఎలాట్‌చేసి గేటు దగ్గరకి వచ్చాడు. వస్తూనే నిలబడ్డవాళ్ళని చూసి, "ఏం, రిజర్వేషను లేదా? లేకుండా ఎందుకెక్కేరు ఇందులో" అని గద్దిస్తూ అడిగాడు.

రాజారావుగారికి ఇలాంటి సంఘటనలు ఎదుర్కోవడంలో అనుభవం లేదు. ఆయనకి మాట తడబడింది.

ఈలోగా ప్రక్కనే నిలబడ్డ మరో వ్యక్తి, "తుని వరకేనండి" అన్నాడు నానుస్తూ.

"తుని వరకైతే మాత్రం?" అని వీళ్ళ వైపు తిరిగాడు టి. టి. ఇ. "ఏమండీ మీ రేమిటి?" అన్నాడు దురుసుగా.

"మాకు....నాలుగు సీట్లు కావాలి సార్. పలాస దాకా వెళ్ళాలి" తడబడుతూ అడిగేడు రాజారావుగారు.

"కావాలంటే ఎక్కడినుంచి వస్తాయండీ? ఒక్కటి కూడా ఖాళీ లేదని ప్లాట్‌ఫారం మీదే చెప్పేను కదా! మళ్ళీ ఎందుకెక్కేరు?" రైలు హోరువల్ల, చికాకువల్ల గొంతు పెంచి మరీ అరుస్తున్నాడు టి. టి. ఇ.

రాజారావుగారికి ఇబ్బందిగా ఉంది. "మేం వచ్చేసరికి లేటయిందండి. ట్రయిను కదిలిపోతూంటే.... ఇందులో ఎక్కేసాం" అన్నాడు అనునయంగా.

"ఆఁ, ఆఁ! ప్రతివాడూ ఇలాగే చెప్తాడు లాస్ట్ మూమెంట్‌లో వచ్చేమని! ఏం, ఐదు నిముషాలు ముందు రాకూడదూ? వస్తారు. వచ్చి వద్దన్నా కూడా ఇందులో ఎక్కిపోతారు. టి. టి. ఇ. గాడు మన్నేం చేస్తాడ్లే అని...." వ్యంగ్యంగా, కోపంగా అన్నాడు టి. టి. ఇ.

రాజారావుగారికి ఏం చెప్పాలో తోచలేదు. పక్కనున్న వ్యక్తి ఏదో సర్ది చెప్పబోయాడు. "మరి మీరలా అంటే ఎలా సార్! ఏదో కొంత ఇచ్చుకుంటాం. దయచేసి సీట్లు ఎడ్జస్ట్ చెయ్యండి సార్!" అన్నాడు.

టి. టి. ఇ. వెంటనే కోపాన్ని అభినయించాడు. "ఏంటయ్యా – ఇచ్చేది? తప్పుడు పనులు చెయ్యడమూ, రూపాయో అర్థో చేతిలో పెట్టడమూనా? మిమ్మల్ని దింపెయ్యకుండా ఇక్కడ ఉండనిస్తే పెట్టెలో మిగతా వాళ్ళు ఊరుకుంటారా, నా – " అని ఓ బూతుమాట వాడేడు.

రాజారావుగారికి ముళ్ళమీద ఉన్నట్లు ఉంది. అతను అలాంటి పదజాలం అనడానికీ వినడానికీ కూడా అలవాటు పడ్డవాడు కాదు. తలయెత్తి భార్య ముఖంలోకి చూడలేక పోయాడు.

టి. టి. ఇ. ఇంకేదో అంటున్నాడు.తృణమో పణమో రాలుతుందని కనిపెట్టేక మెత్తబడి తన వృత్తిలో ఇబ్బందులన్నీ ఏకరువు పెట్టడం మొదలెట్టేడు.(పాపం అందరికీ సాయం చెయ్యాలనే ఉంటుందట. కాని రూల్సు ఒప్పుకోవు, రిజర్వేషను ఉన్న పాసెంజర్లు ఒప్పుకోరట!) మధ్య మధ్య బూతుపద ప్రయోగం స్వేచ్ఛగా చేస్తున్నాడు.

రాజారావుగారు ఏమీ ఇస్తానని హింట్ చెయ్యకపోవడం చూసి. "ఏమండీ మాటాడరు?" అని గద్దించి అడిగాడు.

"ఎలాగోలా నాలుగుసీట్లు నెక్స్ట్ స్టేషన్‌లో అయినా ఎడ్జస్ట్ చెయ్యండి సార్" అన్నాడు రాజారావుగారు.

"ఎలాగండీ? చూస్తున్నారు కదా! ఒక్కటి కూడా లేదు" అని చార్టు చూపించాడు. అందులో కలగాపులగంగా ఉన్న అంకెలూ అక్షరాలూ వాటి అర్థాలూ రైల్వే వాళ్ళకి తప్ప ఇంకెవ్వరికీ బోధపడవు. అందుచేత అందులో ఖాళీలు ఉన్నా లేవనే నమ్మాలి, టి. టి. ఇ. అలా అంటున్నాడు కాబట్టి.

పక్కనున్న మనిషి మెల్లగా రాజారావుగారితో అన్నాడు. "సీటుకి టూ రుపీస్ ఇచ్చెయ్యండి సార్. సరిపోతుంది" అని.

రాజారావుగారికి అసహ్యం వేసింది. ఈ పెద్ద మనిషి ఇంత నిస్సిగ్గుగా ఎలా లంచం పుచ్చుకుంటున్నాడా అని. పోనీ కక్కుర్తి పడ్డా వందలూ వేలూ కాదు. రూపాయి. రెండు రూపాయలకోసం ప్రతి ప్రయాణికుడి ముందు చెయ్యి చాపడమా? డబ్బుకోసం గడ్డి తినడం అంటే ఇదే కాబోలు! ఇతను గడ్డేకాదు. ఇంకేమైనా తినే సమర్థుడిలా ఉన్నాడు.

"సీటు పావలాయే కదా" అన్నాడు రాజారావుగారు, ధైర్యంగా, గట్టిగా.

టి. టి. ఇ. కి కోపం వచ్చింది. "అసలెక్కడున్నాయయ్యా సీట్లు? పావలా ఇస్తాట్ట పావలా...." అన్నాడు ఈసడిస్తూ.

రాజారావుగారికి కోపం వచ్చింది. "చూడండి, సీట్లు లేకపోతే తర్వాతి స్టేషన్‌లో దిగిపోతాం. కాని మీరు అమర్యాదగా మాట్లాడడం బాగులేదు. డోంట్



# పూల బజారు

ఎన్నిపూవులో ఈ తోటలో
అన్ని పూవులూ తెలవారుతుండగా
విచ్చుకుంటే
ఈ పూవులు చీకటి పడుతుండగా
గుచ్చుకుంటాయి.
పెదవి రేకలమీది
చిరుగులు పడ్డ చిరు నవ్వుల్ని
మునివంటి సూదితో
మునిమాపు దారంతో కుడుతూ
ఎన్ని పూవులో ఈ తోటలో....
తుప్పుపట్టిన కత్తిలాంటి
నిన్నటి పాత బడ్డ సోయగాల్ని
అద్దం ఆకు రాయి మీద నూరుతూ
గడప గడపకో పువ్వు!
నొసట వేదిక మీద నృత్యంచేసి చేసి
అలసట చెందిన రక్తం సూర్యుళ్ళను సేద
దీర్చి
తళుకు వస్త్రాలలోపల
కొలలేని వేదనల్ని
వెలలేని అభిమానాల్ని దాచుకొని
ఆ కొమ్మకో తల్లిపూవు
ఈరెమ్మకో చెల్లిపూవు
రంగుల్ని – పరిమళాల్ని
నవ్వుల్ని – సహనాల్ని
అరువు తెచ్చుకున్న పువ్వులు
తొడి మల్లేని – కాడల్లేని పువ్వులు
ఆస్వాదనకు తప్ప – ఆరాధనకు
నోచుకోని పువ్వులు
విచ్చుకున్న నల్ల కలువ కాటుక కనులలోని
చీకటి గాథలు విన్నదెవరు?
విరిసిన మందారపు గుండెల్లో
రగులుతున్న జ్వాలను కనుగొన్నదెవరు
వికసించిన మల్లెల్లోని విరిగిన హృదయాన్ని
కుశల మడిగిన దెవరు?
మొగ్గ పువ్వుగా విచ్చుకుంటున్న శబ్దం
విన్న దెవరు?
దూరంగా మైకులో భాగవతారిణి గొంతు
యత్రనార్యస్తు పూజ్యంతే......

–శిఖామణి

యూజ్ సింగ్యులర్ వితౌట్ నోయింగ్ వాట్ అయామ్" అన్నాడు తీవ్రంగా.

"నువ్వెవడివైతే నాకేంటయ్యా? ప్రాపర్ టికెట్ లేకుండా రైలెక్కి తిరిగి నన్ను డబాయిస్తున్నావా? నీలాంటి వాళ్ళందర్నీ అయ్యా బాబూ అని మర్యాద ఇవ్వాలా? ఘెడపట్టుకు కిందకి గెంటేసే వాడు లేకపోతే సరి...." అన్నాడు టి. టి. ఇ. పరుషంగా.

రాజారావుగారి హృదయం అవమానంతో దహించుకు పోయింది. ఆయన ఎవరిచేతా ఎప్పుడూ ఇంతమాట పడి ఎరగడు. అయినా....వివేకమూ విచక్షణా కలవాడు కాబట్టి తొందరపడలేదు. 'అనువుగానిచోట అధికులమనరాదు' అని తనని తాను నిభాయించుకున్నాడు. టి. టి. ఇ. అలా మాట్లాడ గులుగుతున్నాడంటే స్థాన బలిమి మరి! రైలు దిగిపోయాక వాడి మొహం ఎవడూ చూడడు కద! అందుచేత ఉన్న కొద్దిపాటి అధికారాన్నీ ఇక్కడే ప్రదర్శిస్తున్నాడు.

నిలబడ్డ వాళ్లందరూ రెండేసి రూపాయలు తీసి సమర్పించుకున్నారు. రాజారావుగారు అదేం గమనించనట్టూ తనకేం పట్టనట్టూ బయటికి చూస్తూ ఉండిపోయాడు. టి. టి. ఇ. అతనికేసి కొరకొర చూస్తూ ఏదో వల్లిస్తున్నాడు

"చదువురాని వాళ్లయితే తెలియక ఈ పెట్టి ఎక్కిపోతారనుకోవచ్చు. చదువుకున్న వాళ్లకి ఆమాత్రం బయట రాసి ఉన్నది కనిపించదా? నీటుగా తయారైపోయి ఇంగ్లీషులో మాట్లాడేస్తే ప్రతివాడూ సలాం చేస్తాడనుకుంటారు కాబోలు! ఏదో మోటు సామెత చెప్పినట్టు...." అంటున్నాడు.

రాజారావుగారు వినిపించుకోలేదు.

టి. టి. ఇ. ఉక్రోషం పట్టలేకపోయాడు. "మీ టిక్కెట్టేవీ" అన్నాడు తెమ్మని సొంజ్ఞ చేస్తూ.

రాజారావుగారు తీసి ఇచ్చాడు. టి. టి. ఇ. వాటి వెనక ఏదో గిలికి, "ఊc, పోనీ నాలుగు రూపా-

## స్థానబలిమి

లివ్వండి" అన్నాడు.

"ఒక్క రూపాయికంటె ఎక్కువివ్వను. అదీ నిలబడడానికి కాదు. సీట్లు ఇస్తేనే" అన్నాడు రాజారావుగారు.

టిక్కెట్లు అతని చేతిలో విసరికొట్టి, "ఉంచుకోవయ్యా! నీలాంటోళ్ళు...." అంటూ వాక్యం పూర్తి చెయ్యకుండా అక్కడినుంచి వెళ్లిపోయాడు. కొంచెం దూరం వెళ్లి ఏవో బూతుమాటలనడం రాజారావుగారికి వినిపించకపోలేదు.

తునిలో రాజారావుగారూ, కుటుంబమూ దిగి జనరల్ కంపార్ట్‌మెంటులోకి మారిపోయారు. దిగేముందు టి. టి. ఇ. కోటుమీద నేమ్‌ప్లేట్ పరీక్షగా చూశాడు రాజారావుగారు. టి. టి. ఇ. పేరు ఎ. జె. రావు.

* * *

ఇంటికి తిరిగి వెళ్లాక రైల్వే డివిజనల్ మేనేజరుకీ, రైల్వే మంత్రికీ కంప్లెయింటు రాసేడు. అని మామూలుగానే బుట్టదాఖలు చెయ్యబడ్డాయి.

* * *

జగన్నాథరావు చెట్టుక్రింద నిలబడ్డాడు. ప్రక్కనే అతని కొడుకున్నాడు. పదకొండు దాటింది. బి. ఎస్. సి. అడ్మిషన్లు ప్రారంభించడానికి ఇంకా ఎంత టైం పడుతుందో తెలియదు. ఇంకో క్లాసువో అడ్మిషన్లు చూస్తున్నారట ప్రిన్సిపాల్‌గారు.

కాలేజి ఆవరణ అంతా కోలాహలంగా ఉంది. సీట్లొచ్చిన విద్యార్థులు ఆఫీసు రూమ్‌లో తమ సర్టిఫికెట్లు వెరిఫై చేయించుకుని ప్రిన్సిపాల్‌గారి రూములోకి వెళ్లాలి. అక్కడ ఆయన ఒకసారి విద్యార్థినీ, అతడి కాగితాల్నీ తణిఖీచేసి, ఫీజు కట్టమని అనుమతి ఇస్తారు. శ్రద్ధగా, బుద్ధిగా చదువుకోవాలనీ, కాలేజికి చెడుపేరు తేకూడదనీ సలహాలాంటి హెచ్చరిక చేస్తారు. ఫీజు కట్టి అటెండెన్సు రిజిష్టర్లో పేరు వేయించుకుంటే విద్యార్థి జాయిన్ అయినట్టే.

జగన్నాథరావు కొడుకు ఇంటర్ పాసయ్యాడు. మంచి మార్కులే వచ్చాయి. బి. ఎస్. సి. లో చేరాలి. సీటు వచ్చింది. కాని ఇంటర్ ప్రొవిజనల్ సర్టిఫికెట్ ఇంకా రాలేదు. అది లేకుండా జాయిన్ చేసుకుంటారా? ప్రిన్సిపాల్‌గారిని కొన్ని రోజులు గడువివ్వమని అడగడానికే కొడుకుతో బాటు వచ్చాడు జగన్నాథరావు.

చాలాసేపు నిరీక్షణ అయ్యాక బి. ఎస్.సి. అడ్మిషన్లు మొదలు పెట్టేరు. జగన్నాథరావు కొడుకు ఓ. సీ. లో అయిదో వాడు. పేరు పిల్చినప్పుడు కొడుకుతో బాటు ఆఫీసులో కెళ్ళాడు. ఒక లెక్చరరూ, ఇద్దరూ క్లర్కులూ చూస్తున్నారు అప్లికేషన్ల వెరిఫికేషను. ప్రొవిజినల్ సర్టిఫికెట్ లేదనేసరికి పెదవి విరిచేడు ఆ లెక్చరరు. "రిక్వైర్‌మెంట్సులో ఏ లోపం ఉన్నా అడ్మిట్ చేసుకోవడం కష్టమండీ. మెమోలో ఉంది కదా, ఏవి తక్కువైనా సీటు వదులుకోవాలనీ...." అన్నాడు.


చాలా అనునయంగా, వినయంగా విషయమంతా వివరించాడు జగన్నాథరావు. అతని కొడుకు చదివిన వి. ఎస్. కృష్ణా కాలేజీలో ఇలాగే కొంతమందికి పొవిజనల్ సర్టిఫికెట్లు రాలేదు. హైదరాబాదు రాసేరు కాలేజివాళ్ళు. ఇంకా ఏమీ జవాబు రాకపోయేసరికి మనిషిని పంపించేరు. ఇంటర్‌మీడియేట్ బోర్డుకి. ఇంకో మూడు నాలుగు రోజుల్లో రావచ్చు. అంతవరకు సీటు ఆపమని అభ్యర్థించేడు జగన్నాథరావు.

"అయితే మీరు వెళ్ళి ప్రిన్సిపాల్ గారిని కలవండి. ఆయన ఒప్పుకుంటే పర్వాలేదు. కాని అప్లికేషన్‌లో ఏ లోపం ఉన్నా కన్సిడర్ చెయ్యొద్దని చెప్పేరు మాకు. ఎందుకంటే సీట్లకి చాలా ఒత్తిడిగా ఉంది. సమయానికి మీరు అన్ని కాగితాలతో సిద్ధంగా ఉండకపోతే వెంటనే ఆ సీటు ఎగరేసుకు పోవడానికి వెనక బోలెడు మంది ఉన్నారు వెయిటింగు లిస్టులో.... సరే, వెళ్లి ప్రిన్సిపాల్‌గారితో చెప్పి చూడండి...." అని లిస్టులో తరవాతి కేండిడేటుని పిలవమన్నాడు ఆ లెక్చరరు.

కొడుకుని కూడా తీసుకుని ప్రిన్సిపాల్ గదిలో కెళ్ళాడు జగన్నాథరావు. ప్రిన్సిపాల్‌గారిని ఎక్కడో చూసినట్లుంది. "నమస్తే సార్" అన్న మరుక్షణమే గుర్తొచ్చింది జగన్నాథరావుకి. ఆరోజు రైల్లో డబ్బులివ్వడానికి నిరాకరించిన వ్యక్తి ఈయనే! గుర్తు రాగానే ఖంగు తిన్నాడు.

'రమ్మన్నట్టు తల ఊపి, కూర్చోమని సొంజ్ఞ చేశాడు ప్రిన్సిపాల్‌గారు. చేతిలో పెన్ పక్కన పెట్టి, "చెప్పండి" అన్నాడు.

సంకోచిస్తూనే విషయం అంతా చెప్పేడు



జగన్నాధరావు. కొద్ది రోజులు గడువివ్వమని ప్రాధేయపడుతూ అడిగినప్పుడు మాత్రం అతనికి చాలా సిగ్గు, అవమానం, దిగులూ కూడా వేసేయి. 'ఈయన గుర్తు పట్టినట్టు లేదు' అనుకున్నాడు మనసులో నే.

జగన్నాధరావు చెపిమనదంతా విని, ప్రిన్సిపాల్‌గారన్నారు. "కావలసిన కాగితాలన్నీ సిద్ధం చేసుకోవడానికి చాలా టైమే ఇచ్చాం కదండీ! మేం మీకు మెమో పంపి పన్నెండు రోజు లైంది. ఇంకా మీరు చాలదంటే ఎలా?"

జగన్నాధరావు బతిమాలుతున్న ధోరణిలో, "నిజమే సార్, ఏ రోజు కా రోజు పి. సి. వస్తుందనే చూస్తున్నామండి. మొన్న సాయంకాలం గోదావరికి హైదరాబాదు మనిషిని కూడా పంపించేమండి. రేపో ఎల్లుండో రావచ్చు. వెంటనే తెచ్చి సబ్మిట్ చేస్తాను. ఈలోగా సీటు ఇంకెవరికీ ఇవ్వకుండా ఆపండి సార్" అన్నాడు.

"సారీ! ఇలా అవకాశం ఇస్తే ప్రతి వాళ్ళూ ఏదో ఒక దానికోసం గడువు అడుగుతూనే ఉంటారండీ! అడ్మిషన్లన్నీ ఇలా వెనక్కి పెట్టుకుంటే వెయిటింగ్ లిస్టుల వాళ్ళకి ఏం సమాధానం చెప్తాం? వాళ్ళని ఎన్నాళ్ళు ఆపగలం, ఆశ పెట్టుకోవాలో నిరాశ చేసుకోవాలో చెప్పకుండా? ఇవాళ ఎందరు చేరలేదో అన్ని సీట్లు రేపు వాళ్ళకి ఇవ్వాలి కదా!" అన్నాడు ప్రిన్సిపాల్‌గారు.

జగన్నాధరావు మరికొంత ప్రాధేయ పడ్డాడు.

"నన్నెక్కడైనా చూసిన గుర్తుందా మీకు?" హఠాత్తుగా అడిగాడు ప్రిన్సిపాల్‌గారు, సూటిగా చూస్తూ.

జగన్నాధరావు ముఖంలో రంగులు మారేయి. తలవంచుకున్నాడు, అనాలోచితంగా. అతడికి ముళ్ళమీద కూర్చున్నట్టు ఉంది. మనసులో గిల్టీగా ఉంది.

"ఆరోజు మీరు పని చేసే చోట మీరు అధికారం చలాయించారు. నేను పని చేసే చోట నేనూ అలాగే చెయ్యగలను ఇవాళ. మీ అబ్బాయికి సీటు ఇవ్వడం కుదరదనగలను" అన్నాడు ప్రిన్సిపాల్‌గారు విలాసంగా.

జగన్నాధరావు ముఖం తెల్లగా పాలిపోయింది. మనసులో పొంగిన కోపాన్ని కష్టపడి అణచుకున్నాడు. కాని ఏమీ మాట్లాడలేక పోయాడు.

ప్రిన్సిపాల్‌గారే మళ్ళీ అన్నాడు, "కాని నేనలా అనను. మీరు నన్నవమానిస్తే పాపం ఆ అబ్బాయిని శిక్షించడం ఎందుకూ? వచ్చే సోమవారంలోగా ప్రొవిజనల్ సర్టిఫికేట్ ఆఫీసులో ఇచ్చి రిజిస్టర్‌లో పేరు రాయించండి. ఈవేళే ఫీజు కట్టెయ్యండి."


జగన్నాధరావు మనసు తేలిక పడింది.

"కాని, చూడండి రావుగారూ, నేను పనుండి మీ దగ్గరకొస్తే మీరు పోజు కొట్టడం, మీకు పనుండి నా దగ్గరకొస్తే నేను పోజు కొట్టడం– ఇదంతా అసహ్యంగా, నీచంగా లేదూ? మనం చదువుకున్న వాళ్ళం. బాధ్యతగల ఉద్యోగులం. మనలాంటి వాళ్ళమే స్వార్థంతోనూ, అహంతోనూ, అహంకారంతోనూ ప్రవర్తిస్తే మొత్తం వ్యవస్థ ఏమవుతుందో ఆలోచించండి. మీరూ, నేనూ మనలాంటి వాళ్ళందరే ప్రజలు. మీరూ, నేనూ మనలాంటి వాళ్ళే ప్రభుత్వం కూడా. మనందరికీ ఒకరితో ఒకరికి అవసరాలు ఉంటాయి. అందరం కలిసి ఒక సమాజంలో సభ్యులం. ఎవరి సర్కిల్‌లో వాళ్ళు నిరంకుశంగానూ, సర్వ స్వతంత్రంగానూ ప్రవర్తిస్తే సమాజం ఏమవుతుంది?

ఒక్కసారి ఆనాటి మీ ప్రవర్తన గుర్తు తెచ్చుకోండి. బాధ్యత గల ప్రభుత్వోద్యోగి ప్రవర్తించవలసిన తీరు అదేనా? ఆగేడు ప్రిన్సిపాల్‌గారు.

జగన్నాధరావు వంచిన తల ఎత్తలేదు. అతని-

# 'లంకా టైగర్' లక్ష్మీనారాయణ




శ్రీ లంకా లక్ష్మీనారాయణ ఆంధ్ర క్రీడారంగంలో పట్టుదల, కార్యదీక్ష, అకుంఠిత ధైర్య సాహసములు ప్రదర్శించి, ఆంధ్రా క్రీడా గ్రేసరునిగా ప్రఖ్యాతి పొందిన ఆదర్శప్రాయులు. ముఖ్యంగా కాలి బంతి ఆట, బాడ్మింటన్ ఆటల్లో 1930 నుండి 3 దశాబ్దములు ఆంధ్ర ప్రతిష్ఠను నిలబెట్టిన వీరుడు 1931 లో ఏలూరు సమ్మర్ రిక్రియేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో ఆఖరి ఆటలో గేమ్ బాల్‌లో 5 పాయింట్లు కొట్టి విజయం సాధించారు. గేమ్ బాల్‌లో ఒక్కరే 5 పాయింట్లు సాధించడం ఈ ఆట చరిత్రలోనే లేదని చెప్పవచ్చు ప్రఖ్యాత క్రీడాగ్రేసరుడు బందరు పెద్దన్న తన జట్టులో రైట్‌బాక్‌గా వీరిని ఆడించి, వై. ఎమ్. జి. జట్టును, 5 సార్లు నూజివీడు అఖిలభారత పోటీలలో వరుసగా గెలిచారు. ఆంధ్రలో, దక్షిణాదిన అనేక పోటీలలో వీరు గెలిచారు. సింగిల్స్‌లో 15 సంవత్సరములు ఆంధ్రలో ప్రథమ శ్రేణిలో నిలబడి 'లంకా టైగర్' బిరుదును నిలబెట్టుకున్నారు. అట్లే విద్యారంగంలో 1950 లో బి. ఏ. కాకినాడలో పూర్తిచేసి.సి. టి. ,బి.ఇ.డి., రాజమండ్రిలో చదివి ఉత్తీర్ణులై, ఉపాధ్యాయునిగా గుడివాడ ఉన్నత పాఠశాలలో పని చేశారు.

1939 లో రేపల్లెలో జరిగిన అఖిలభారత పోటీలలో డబుల్స్, సింగిల్స్, ఫుట్‌బాల్‌లో గెలిచి ఎవరు సాధించలేని అఖండ విజయాన్ని సాధించారు. శ్రీ ఎమ్. రామారావు, శ్రీ ఎమ్. అప్పారావుగార్లు వీరి క్రీడలను ప్రోత్సహించారు. వీరిని మైసూర్ జాతీయ పోటీలలో బి. బి. ఎస్ ఇ. వారు, గుడివాడలో ఆంధ్ర క్రీడారంగంవారు ఘనంగా సన్మానించారు. వీరితో కూడి ఆడిన గొప్ప క్రీడాకారులు, శ్రీ పోలా ప్రగడ రామారావు, ఏలూరు – నరసాపురంలో హెహూ హెమిలను పెద్దన్న – ఏచ్చయ్య జట్లను ఓడించుటకు కారణ భూతులు. గుడివాడకు చెందిన శ్రీ పామర్తి, శ్రీ ఆంజనేయశాస్త్రి, శ్రీకాపూరి, శ్రీమణిరాజంగార్లతో ఆడి అనేక పోటీలు వీరు గెలిచారు. ఉపాధ్యాయులకు, యువ క్రీడాకారులకు వీరు ఆదర్శప్రాయులు. విద్యాసంస్థలు వీరిని ఆహ్వానించి పిల్లలకు సందేశమిప్పించదగిన వ్యక్తి ఈయన. సాహసంతో, నిష్కామ కర్మతో పనిచేస్తే, విజయం తథ్యం, పరాజయాలు విజయానికి సోపానాలు, ఉత్తమ పౌరులుగా ఉత్తమ శీల లక్షణములు అలవర్చుకొని దేశాభ్యుదయానికి పాటుపడాలని వీరు క్రీడాకారులకు, విద్యార్థులకు సందేశం ఇచ్చారు.

–ఆంజనేయ శాస్త్రి

# ధర్మపథం

-బులుసు వేంకటరమణయ్య



# మాతృసేవ

జన్మకు కారణమైన తలిదండ్రులలో తల్లికి గల ప్రాధాన్యం తండ్రికి లేదు. ఇది అనాదినుంచీ వస్తున్న సంప్రదాయం. ఆగమాల్లో 'మాతృ దేవో భవ, పితృ దేవో భవ' అని జనకునికంటె జననికే ప్రథమ స్థానం యివ్వబడింది. "నామాతుః పరదైవతం" అని తల్లికంటె వేరుదైవంలేదని పెద్దలు ఎప్పటినుంచో చెప్తూనే ఉన్నారు. నవమాసాలూ మోసి బిడ్డను కన్న తర్వాత ఆ బిడ్డను పెంచి, పెద్దచేసి, కష్టసుఖాలు గమనించే బాధ్యతను తల్లి స్వీకరిస్తుంది. తప్పుచేస్తే తండ్రి శిక్షిస్తాడు. తల్లి మంచి మార్గాన నడవడానికి శిక్షణను ఇస్తుంది. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేక తండ్రి ఉన్నత విద్యను చదివించలేకపోతే తల్లి తన నగలనూ, చివరకు మంగళ సూత్రాన్నయినా అమ్మి పెద్ద చదువులు చెప్పించి పురోభివృద్ధికి కారణమవుతుంది.

కుమారుడు చెడు సహవాసంవల్ల దుర్వ్యసనాలకు లొంగిపోయి సొమ్ము యిచ్చవచ్చినట్లు ఖర్చుచేస్తూ, తండ్రిని అడగడానికి భయపడి, తల్లినే డబ్బును అడుగుతాడు. పుత్రవాత్సల్యం కొద్దీ ఆమె, తన భర్తకు తెలియకుండా కొడుక్కి డబ్బు యిస్తూ ఉండడం చాలా మందికి తెలుసును.

తన సంతానానికి జబ్బుచేస్తే తల్లికి కలిగే తల్లడపాటు వర్ణనాతీతం. చికిత్సలతోపాటు రోగ నివారణకోసం వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంటుంది. తన ప్రాణం తీసుకునయినా పుత్రుని ప్రాణం నిలపవలెనని భగవంతుణ్ణి ప్రార్థిస్తుంది. అట్టి తల్లి ఋణం తీర్చుకోవడం సాధ్యం కాదు.

ఇట్టి మాతృదేవతను ఎంతో గౌరవంతో చూచి, ఆమె చెప్పిన విధంగా నడుచుకొనేవారికంటె ఆమె యెడల నిర్లక్ష్య భావం చూపేవారు ఇప్పుడు అధిక సంఖ్యలో కానవస్తారు. వివాహం చేసుకొన్న తర్వాత తల్లియందుండే గౌరవం క్షీణించి, క్రమంగా అది నశించి, ఎదురు తిరిగే సంఘటనలు కూడా చాలా ఉన్నవి. కుమారుడు, స్వాభావికంగాగాని, పరిసర పరిస్థితులవల్లగాని చెడ్డవాడుగా మారినా, తల్లికి మాత్రం – తన్ను హీనంగా చూచినా కుమారుని పయి వాత్సల్యం పోదు. ఎప్పటికీ ఉంటుంది. ఈ విషయమే "కుపుత్రో జాయేత, క్వచిదపి కుమాతా న భవతి" (కుమారుడు చెడ్డవాడై ఉంటే ఉండవచ్చును. కాని, తల్లి మాత్రం ఆ కుమారుని పట్ల ఎప్పుడూ చెడ్డగా ప్రవర్తించదు) అని ఎన్నడో చెప్పబడి ఉన్నది.

బాల్యంలో ఎంతో సేవచేసి, పెంచి పెద్దచేసి, విద్యాబుద్ధులకు దోహదం చేసిన మాతృదేవిని, ఆ తర్వాత సేవించి, తగిన సౌకర్యాలు కలిగించడం, గౌరవించడం కుమారుని కనీస ధర్మం. మాతృసేవ చేస్తే అన్ని ధర్మాలూ ఆచరించినట్లే అని గ్రహించాలి. □

# స్థానబలిమి

కోపం, చికాకు పాల పొంగులా చల్లారి పోయాయి. తనకి తెలియకుండానే హఠాత్తుగా తలెత్తి "సారీ" అన్నాడు. అతడికి కోవెలలో దేవుడి ముందు నిలబడినట్టు ఉంది.

ప్రిన్సిపాల్‌గారు సానుభూతిగా చూశాడు. అనునయంగా అన్నాడు. "అయామ్ ఆల్సో సారీ! మిమ్మల్ని అఫెండ్ చెయ్యడం నా ఉద్దేశ్యం కాదు. మిమ్మల్ని కూర్చోబెట్టి మీ ప్రవర్తన గురించి, కర్తవ్యం గురించీ నీతులు బోధించే అధికారం నాకు లేదు. కాని" చిన్నగా నవ్వుతూ అన్నాడు, "ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాం కదా! వృత్తి దోషం."

జగన్నాథరావు కూడా చిరునవ్వు నవ్వేడు.

ప్రిన్సిపాల్‌గారు కొనసాగించాడు. "సమాజం, పౌరుల బాధ్యతలూ లాంటి పెద్ద మాటలు మాట్లాడుతున్నాననుకోకండి. మనమే సమాజం. మనం చిన్న చిన్న విషయాల్లో జాగ్రత్తగా, నిజాయితీగా ఉండడమే మన బాధ్యత. చిన్న చిన్న విషయాలే వ్యక్తిత్వాన్ని దేశ భవిష్యత్తునీ తీర్చి దిద్దేవి. అంతేకాదు. మనని చూసే మన పిల్లలు నేర్చుకుంటారు. మంచైనా చెడైనా.... ఆఫ్‌కోర్స్, ఇవన్నీ మీకు తెలియవని కాదు...." అన్నాడు.

జగన్నాథరావు తలవంచుకునే అన్నాడు. "మీరు చెప్పింది నిజమే. ఇకముందు జాగ్రత్తగా ఉంటాను."

ప్రిన్సిపాల్‌గారి కళ్లలో ఆనందం తొంగి చూసింది. "నాకు చాలా సంతోషంగా ఉంది. మీ అబ్బాయి కేం పర్వాలేదు లెండి. మేం చూసుకుంటాం." అన్నాడు, కరచాలనం కోసం చెయ్యి చాపుతూ.

జగన్నాథరావు ఆ చేతిని కృతజ్ఞతతో అందుకుని వదిలాడు. "థ్యాంకూ. వస్తాను. నాకు శెలవిప్పించండి" అని లేచాడు.

గది బయట కొచ్చాక గుండె నిండా ఊపిరి పీల్చుకున్నాడు. అతనికి గుళ్లో కెళ్లి దేవుడి ముందు తప్పు ఒప్పుకుని చెంపలేసుకొని బయటికి వచ్చినట్టనిపించింది. స్నానం చేసి కాలుష్యాన్నలతా కడిగేసుకున్నట్టనిపించింది. అతను ఆ సమయంలో చాలా పరిశుభ్రుడూ. వినమ్రుడూ అయ్యాడు.

ప్రిన్సిపాల్‌గారి గది ముందు బోర్డు ఉంది. డా. వై. రాజారావు, ఎం. ఎ., పి.హెచ్. డి., ప్రిన్సిపాల్. ఆ బోర్డు వంక తదేకంగా చూసి కొడుకు తలమీద చెయ్యి వేసి ఆప్యాయంగా నిమిరేడు జగన్నాథరావు. □